ప్రజాశక్తి

మంగళవారం 13 ఫిబ్రవరి 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మునగపాకలో భారీ మానవహారం చేపట్టిన సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు

రోడ్డు పునర్నిర్మాణం కోసం భారీ మానవహారాలు

అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకూ ఊరూరా కదిలిన ప్రజలు

అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకూ శిథిలమైన రోడ్డును వెంటనే పునర్నిర్మాణం చేయాలని, భారీ వాహనాలను నిలుపుదల చేసి ప్రజా ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి బైపాస్ రోడ్డు నుంచి అచ్యుతాపురం వరకూ సోమవారం భారీ మానవహారాలు జరిగాయి. రహదారి పునర్నిర్మాణ పోరాట కమిటీ ఆధ్వర్యాన అనకాపల్లి బైపాస్ రోడ్డు, నాగులాపల్లి, ఒంపోలు, మునగపాక, అచ్యుతాపురం, తిమ్మరాజుపేట, కొండకర్ల జంక్షన్, హరిపాలెం తదితర చోట్ల ఈ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కదిలివచ్చిన ప్రజానీకం రహదారి సమస్యపై పెద్దపెట్టున నినాదాలు చేశారు. మునగపాక మండల కేంద్రంలో జరిగిన మానవహారాన్ని ఉద్దేశించి సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడారు. సమస్యను పది రోజుల్లో పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. (వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీలో..)

నేడు విశాఖకు సిఎం జగన్

- 'ఆడుదాం-ఆంధ్ర' ముగింపు వేడుకల్లో ప్రసంగం
- ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగరంలోని పిఎం.పాలెం వద్దనున్న ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియంలో బుధవారం జరుగనున్న 'ఆడుదాం-ఆంధ్ర' రాష్ట్ర స్థాయి పోటీల ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ముగింపు సంబరానికి లక్ష మంది వీక్షకులు రానున్నారని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం మాజీ మంత్రి, భీమునిపట్నం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ క్రికెట్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. కార్య క్రమానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సిఎం పర్యటన షెడ్యూల్‌ను తెలియజేశారు. ఆయన వెంట జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, ఎడిసి కెఎస్.విశ్వనాథన్ మిగతా 2లో..

తహశీల్దార్ రమణయ్య హత్య కేసులో..

విచారణ పూర్తి ?

గోప్యత పాటిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : తహశీల్దార్ సనపల రమణయ్య హత్య కేసు విచారణ దాదాపు పూర్తయినట్టు తెలుస్తోంది. నిందితుడు మురారీ సుబ్రమణ్యం గంగారావు గడచిన వారం రోజులుగా పోలీసుల అదుపులోనే ఉన్నా సరే ఆయన నుంచి ఏ వివరాలు రాబట్టారన్నది పోలీస్ బాస్‌లు గోప్యంగా వుంచుతున్నారు. సోమవారంతో ఆయన్ని డిసిపి, ఎసిపి, సిఐ స్థాయి అధికారులు మధురవాడ పోలీస్‌స్టేషన్‌లో విచారించినట్టు తెలిసింది. రమణయ్యను హత్య చేసిన మరుసటి రోజునే పోలీసులు నిందితుడు గంగారావును పట్టుకున్నారు. అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన తర్వాత నాలుగు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించడంతో విచారణ కూడా దాదాపు పూర్తయినట్టుగా తెలుస్తోంది. అయితే ఏం జరిగిందన్నది పోలీసులు గోప్యంగా మిగతా 2లో..

చిన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

వార్త 3లో..

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై స్పందించరా..?

వార్త 5లో..

14న జెడ్‌పి సర్వసభ్య సమావేశం

వార్త 2లో..

విశాఖ రేంజ్ డిఐజిగా

విశాల్ గున్నీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 2010 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన విశాల్ గున్నీ సోమవారం ఉదయం విశాఖపట్నంలోని డిఐజి రేంజ్ కార్యాలయంలో విశాఖపట్నం రేంజ్ డిఐజిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేంజ్ పరిధిలోని ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి తమ శాఖలోని అన్ని విభాగాలను పటిష్ట పరిచేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. పోలీస్ స్టేషన్ల స్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు.

బాధ్యతలు చేపడుతున్న విశాల్ గున్నీ

పంచగ్రామాల సమస్యను పరిష్కరిస్తాం

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పంచగ్రామాలు, సింహాచలం దేవస్థానం భూసమస్యల పట్ల ప్రభుత్వం ఉదారంగా ఉందని, భూఅనుభవదారులు ఎటువంటి ఆందోళనా చెందనవసరం లేదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సింహాచలం భూసమస్యలపై ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, భూఅనుభవదారులతో సమీక్షా సమావేశాన్ని సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచగ్రామాలు, సింహాచలం భూములకు సంబంధించిన భూఅనుభవదారుల సమస్యలను బాధితుల తరపున ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అయితే ఈ సమస్య ప్రభుత్వ పరిధిలో కాకుండా కోర్టు పెండింగులో ఉందనే విషయాన్ని స్థానికులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ భూఅనుభవదారులకు ఎటువంటి నష్టం వాటిల్లకూడదనే సదుద్దేశంతో ఈ వారంలోనే అడ్వకేట్ జనరల్‌తో చర్చించి కోర్టులో అఫడవిట్ ఫైలు చేసి హియరింగ్ వచ్చేలా ప్రయత్నిస్తామని ఉపముఖ్యమంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధుల మిగతా 2లో..

మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

మొదటి పేజీ తరువాయి..

నేడు విశాఖకు సిఎం జగన్

తదితరులు ఉన్నారు.

జగన్ పర్యటన ఇలా.. : బుధవారం సాయంత్రం 4.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకు విమానంలో సిఎం జగన్ వస్తారు. అక్కడ నుంచి ఐటి హిల్ నెంబర్ 3 (మధురవాడ)కు 5.45 గంటలకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియానికి వెళ్తారు. క్రీడలను కాసేపు తిలకించిన తర్వాత ఆరు గంటలకు జరిగే ముగింపు ఉత్సవంలో పాల్గొని ప్రసంగిస్తారు. 8 గంటల వరకూ స్టేడియంలోనే ఉంటారు.

విచారణ పూర్తి ?

ఉంచుతున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులెవ్వరూ ఈ వ్యవహారంలో తలదూర్చడం లేదు. పోలీసుల విచారణే నడుస్తోంది. రెవెన్యూ అసోసియేషన్ ఉద్యోగులు మాత్రం విచారణ విషయంలో సంతృప్తి చెందడం లేదని తెలుస్తోంది. ఈ నెల 12 నుంచి పెన్‌డౌన్ చేయాలని నిర్ణయించుకున్నా తర్వాత వీరు వెనక్కి తగ్గారు. ఇంతవరకూ రెవెన్యూగానీ, పోలీసు యంత్రాంగంగానీ పెదరుషికొండలోగల సర్వే నెంబరు 380/1లో నిర్మించిన అపార్టుమెంట్‌కు సంబంధించిన స్థలానికి కన్వేయెన్స్ డీడ్ జారీ విషయమే హత్యకు దారితీసినట్లు తెలిపాయి మినహాయిస్తే సంభాషణ, ఆర్థిక లావాదేవీల విషయాలను బయటపెట్టలేదు. ఇంటరాగేషన్‌లో ఉంటుండగా సమాచారం ఇవ్వలేమని పోలీసులు ఒక వైపు చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం సిఎం విశాఖ పర్యటనను విజయవంతం చేసే పనుల్లో మంగళవారం నిమగ్నమయ్యారు.

పంచగ్రామాల సమస్యను పరిష్కరిస్తాం

సూచనలతో పాతబడిన భవనాలకు ఆయా భవన యజమానులు మరమ్మతులను చేసుకునేలా అధికారులకు తగు సూచనలు చేశామన్నారు. ఈలోగా సమస్యను కోర్టు ద్వారా పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. భీమిలి శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సింహాచలం దేవస్థానం భూఅనుభవదారుల సమస్య పెండింగులో ఉందని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి లబ్దిదారులకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, సింహాచలం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసమూర్తి, దేవాదాయ శాఖ ఉప కమిషనర్ కె.శిరీష తదితరులు పాల్గొన్నారు.

సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యాన రోజ్‌గార్ మేళా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలోని సిఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో పోర్టు సాగర్ మాలా కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన 194 మంది అభ్యర్థులకు ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ క్రమంలోనే రోజ్‌గార్ మేళా ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు నియామక పత్రాలను అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా 46 ప్రాంతాల్లో రోజ్‌గార్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి ఎంపీ జివిఎల్.నరసింహారావు, సిఐఎస్ఎఫ్ డిఐజి మాటేటి నందన్, సీనియర్ కమాండెంట్ ప్రణీత్ చంద్ర, కమాండెంట్ సతీష్ కుమార్ బాజ్‌పాయ్, విశాఖపట్నం పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని ఆందోళన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎస్‌సి, ఎస్‌టి, బిసి కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న డిమాండ్ చేశారు. సోమవారం ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద నిధుల విషయమై సంఘం ఆధ్వర్యాన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు మొండి చేయి చూపడం అన్యాయమని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించి దళితుల నోట్లో జగన్ ప్రభుత్వం మట్టికొడుతోందన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి చదువుకున్న దళిత యువకులకు స్వయం ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం వివక్ష చూపుతోందని అన్నారు. వందల సంఖ్యలో పాఠశాలలను మూసివేసి దళిత విద్యార్థులకు విద్యను దూరం చేయడంపై మండిపడ్డారు. తక్షణం దళిత వ్యతిరేక చర్యలు విడనాడి సామాజిక న్యాయ సాధికారతను సార్థకం చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని నిజాయితీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి, జిల్లా కార్యదర్శి టి.చిరంజీవి, ఉపాధ్యక్షులు వై.రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి.ప్రసాదరావు, జగదాంబ జోన్ నాయకులు ఎం.సుబ్బారావు, ఎన్.ఎర్రిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి స్పందనలో వినతి పత్రం సమర్పించారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ - 2023ను రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలో పౌర, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి న్యాయవాద సంఘాల శిబిరం వద్దకు చేరుకొని సంఘీభావ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాద సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ - 2023 ద్వారా ప్రభావితం అయ్యే ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం దారుణమన్నారు. ఈ చట్టం వల్ల రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం తేవడానికి రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించిందని వారు విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం చేయనటువంటి ఈ చట్టాన్ని వైసిపి ప్రభుత్వం తేవడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, ఐపిఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.చలం, ఎంఎస్ఎస్ఎస్ పూర్వ అధ్యక్షులు కె.రవి, నగర కన్వీనర్ ఈశర లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తా : సీతంరాజు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో దక్షిణ నియోజవర్గం నుంచి తాను తప్పనిసరిగా పోటీ చేస్తానని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ తెలిపారు. సోమవారం 35వ వార్డులో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో లక్ష మందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని సుధాకర్ ప్రారంభించారు.

14న జెడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 14న బుధవారం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సిఇఒ ఎం.పోలినాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆ రోజు ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.,
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం., ABC - CS/006/2015

H .O.: ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521225, Ph: 0866-6650307
BO: ABC-CS, Flat No.F1 HSR Enclave,Opp Andhra Bank, Akkayyapalem, Visakhapatnam - 530016, Ph:0891 -2561655.

ఈ ప్రకటనలోని వారి తాలుకు దిగువ ఉదహరించిన స్థిరాస్తిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖా పై, సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీ కు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
1	Smt. Mavallapalli Kalyani GL.No. 73980, W/o. Mavallapalli Madhav Sharma. Cell : 8790941128 / 7075140603 / 9492341294, D.No. 63-4-35, Pavanputra Nagar, Shriharipuram, Visakhapatnam-530011.	The Property in an extent of 145.20 Sq.Yards, of Vacant site In Survey No.102/1, Document No. 2990/2022 Near Silk Industry Department, Pydivada Village (V), Sabbavaram (M) Anakapalli District. Value Rs. 14.52 Lakhs

Visakhapatnam
09.02.2024

Branch Manager,
SRINIVASA RAO TATA 9281029463/9848141269

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT AT ANAKAPALLI
I.A. NO. 25/2022 IN OS.7/2022

Between :
Smt. Peela Mahalakshamamma, W/o Peela Jagga Rao, D.No.10-87, Gavarapeta Street, Thummapala Village, Anakapalli Mandal, Anakapalli District ...Petitioner/Plaintiff
And :
1) Mantina Neelavathi @ Dandu Neelavathi, W/o late Srihari Raju D.No. 15-59, Chinnibabu Colony, Near Orange Cloth Shop Beside Street, Thummapala Village, Anakapalli Mandal, Anakapalli District
2) Dandu Venkata Rama Sandeep Varma S/o late Srihari Raju D.No. 5-59, Chinnibabu Colony, Near Orange Cloth Shop Beside Street, Thummapala Village Anakapalli Mandal, Anakapalli District
3) Dandu-V.S. Goutam Varma, S/o Late Srihari Raju Door No. 15-59, Chinnibabu Colony, Near Orange Cloth Shop Beside Street, Thummapala Village, Anakapalli Mandal, Anakapalli District . . . Respondents / Defendants

NOTICE (PAPER PUBLICATION)

As per order of the Honourable Principal Senior Civil Judge Court at Anakapalle. Please take notice that the Petitioner filed IA No.25/2022. O.S. No. 7/2022, Stands posted to 15-2 2024 THIRD DEPENDENT RESPONDENT DANDU-V.S. GOUTAM VARMA, S/o. LATE SRIHARI RAJU must attend date **15-2-2024, 10:30 AM** PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT AT ANAKAPALLE. Hence this paper publication Issued.

DOMMESI APPA RAO
Advocate, Anakapalle
Cell No.: 9392445763

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.V.O.P.1051/2021

Between:
Satyala Venkata Kishore Kumar ...Petitioner
And:
Dumpa Satish & another ...Respondents

NOTICE

To,
R-1: Dumpa Satish, S/o. Rama Rao, age 25 years, R/at Gollaveedhi,Tagarapuvalasa, Bheemunipatnam Mandal, Visakhapatnam District.
(Rider of Bajaj Pulsar bike bearing Reg.No. AP 31 DS 7659)

Please take notice that the above-named petitioner herein has filed the above M.V.O.P. against you and another for claiming compensation and the matter stands posted to **19-02-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **19-02-2024** at **10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

D. GURUMURTHY,
M. APPA RAO
Advocates
Visakhapatnam,
Cell: 9849207135.

గ్రామ పంచాయతీ కార్యాలయం - రేఖవానిపాలెం

రేఖా నెం. 03/2024 టెండరు ప్రకటన తేదీ.12-02-2024

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, రేఖవానిపాలెం గ్రామపంచాయతీ ఏరియాలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ వివరించిన పనుల కొరకు, సీల్డు టెండరు ఆహ్వానించడమైనది. టెండరు తేదీ: 21-02-2024 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు అప్పటికి హాజరగు టెండరుదారులు లేక వారి ఏజెంట్ల సమక్షంలో తెరువబడును. టెండరుదాఖలు చేయువారు విధిగా ధరావత్తు సొమ్ము చెల్లించి ఉండవలెను. ఖరారు కాబడిన టెండరుదారులు పంచాయతీ నిబంధనలను అనుసరించి 100/- రూపాయలు బాండు పేపరుపై అగ్రిమెంటు సమర్పించవలెను. టెండరు షరతులు మరియు టెండరు వేయు పనులు గూర్చి వివరములు ముందుగా ఈ కార్యాలయం పని చేయు వేళలయందు వచ్చి తెలుసుకొనగలరు.

వ. నెం.	పని వివరములు	చెల్లించవలసిన ధరావత్తు మొత్తం రూ॥లు
1.	గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ముగ్గురు, వాటర్ సప్లయి పనులకు నిర్వహణకు ఐదుగురు, వీధిదీపముల నిర్వహణకు ఒక్కరు, ప్లంబింగ్ పనులు నిర్వహణకు ఒక్కరు, సిబ్బందితో నిర్వహించుటకు రేటు (పారిశుధ్య కార్మికులు మరియు సిబ్బంది)	రూ 2000/-

గమనిక : (1) పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా పంచాయతీ అధికారి, విశాఖపట్నం వారి అనుమతి ఉత్తర్వులకు లోబడి ఖరారు చేయుట జరుగును. (2) టెండర్లు ఏ కారణం చేతనైననూ రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు లేక మరలా నిర్వహించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- పి.దుర్గాదేవి, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, రేఖవానిపాలెం భీమునిపట్నం మండలం

సం/- సమ్మిడి శ్రీనువాసరావు, సర్పంచ్ గ్రామపంచాయతీ, రేఖవానిపాలెం భీమునిపట్నం మండలం.

గ్రామ పంచాయతీ కార్యాలయం -మూలకుద్దు

రేఖా నెం. 02/2024 టెండరు ప్రకటన తేదీ.12-02-2024

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, మూలకుద్దు గ్రామపంచాయతీలో 2024-25 సంవత్సరమునకు ఈ దిగువ వివరించిన పనుల కొరకు, సీల్డు టెండరు ఆహ్వానించడమైనది. టెండరు తేదీ: 21-02-2024 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు అప్పటికి హాజరగు టెండరుదారులు లేక వారి ఏజెంట్ల సమక్షంలో తెరువబడును. టెండరుదాఖలు చేయువారు విధిగా ధరావత్తు సొమ్ము చెల్లించి ఉండవలెను. ఖరారు కాబడిన టెండరుదారులు పంచాయతీ నిబంధనలను అనుసరించి 100/- రూపాయలు బాండు పేపరుపై అగ్రిమెంటు సమర్పించవలెను. టెండరు షరతులు మరియు టెండరు వేయు పనులు గూర్చి వివరములు ముందుగా ఈ కార్యాలయం పని చేయు వేళలయందు వచ్చి తెలుసుకొనగలరు.

వ. నెం.	పని వివరములు	చెల్లించవలసిన ధరావత్తు మొత్తం రూ॥లు
1.	గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ఇద్దరు, వాటర్ సప్లయి పనులకు నిర్వహణకు ఐదుగురు, వీధిదీపముల నిర్వహణకు ఒక్కరు, ప్లంబింగ్ పనులు చేయుటకు ఒక్కరు, సిబ్బందితో నిర్వహించుటకు రేటు (పారిశుధ్య కార్మికులు మరియు సిబ్బంది)	రూ 2000/-

గమనిక : (1) పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా పంచాయతీ అధికారి, విశాఖపట్నం వారి అనుమతి ఉత్తర్వులకు లోబడి ఖరారు చేయుట జరుగును. (2) టెండర్లు ఏ కారణం చేతనైననూ రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు లేక మరలా నిర్వహించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- పి.దుర్గాదేవి, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, మూలకుద్దు భీమునిపట్నం మండలం

సం/- కొయ్య రామకృష్ణారెడ్డి సర్పంచ్, గ్రామపంచాయతీ, మూలకుద్దు భీమునిపట్నం మండలం.

చిన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

భార్యకు ఉద్యోగం ఇవ్వాలి

సిపిఎం కార్పొరేటర్ గంగారావు

చిన్నయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న గంగారావు

ప్రజాశక్తి-పద్మనాభం: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ పరిధిలోని ఏనుగులపాలెంలో అప్పుల బాధ తాళలేక శనివారం ఆత్మహత్యకు పాల్పడిన కొమ్మూరు చిన్నయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, చిన్నయ్య భార్యకు ఉద్యోగం ఇవ్వాలని జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్‌చేశారు. ఏనుగులపాలెంలో ఉన్న ఆ కుటుంబాన్ని డాక్టర్ బి.గంగారావు, సిపిఎం నాయకులు రవ్వా నరసింగరావు సోమవారం పరామర్శించారు. సామూహిక ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ, కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నం చేయగా కుటుంబ యజమాని చిన్నయ్య చనిపోయారని, అతని భార్య మంగమ్మ (40), కుమార్తెలు అనుప్రియ (19), మానస (17) ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారని తెలిపారు. ఇంత దారుణం జరిగినా ప్రభుత్వ అధికారులుకానీ, స్థానిక ఎమ్మెల్యే కానీ ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. చిన్నయ్య లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ కొంతకాలం జీవనం సాగించారని, అనారోగ్య కారణాలతో ఆ వృత్తిని చేయలేకపోయారని తెలిపారు. తర్వాత బంధువుల సహకారంతో బంగారం తాకట్టు పెట్టి, అప్పులు చేసి కరోనా రెండు నెలల ముందు కుటుంబ పోషణ కోసం టాటా మ్యాజిక్ వాహనాన్ని రూ.8లక్షలు పెట్టి కొనుగోలు చేశారని వివరించారు. కరోనా కారణంగా పనిలేక ఆ వాహనం మూలనపడటంతో రెండేళ్లలో చేసిన అప్పుపై వడ్డీ పెరిగి తీర్చలేకపోవడం, అప్పు ఇచ్చిన వారి నుంచి తీవ్ర ఒత్తిళ్లు రావడంతో చివరికి టాటా మ్యాజిక్ వాహనాన్ని కూడా అమ్మేసి కొంత అప్పు తీర్చారని తెలిపారు. మిగిలిన అప్పు తీర్చటానికి ఆదాయం లేకపోవడంతో ఆ అప్పు కాస్తా రూ.15 లక్షలకు చేరిందని, వాటిని తీర్చటానికి అవకాశం లేక కుటుంబం మొత్తం ఆత్మహత్యకు సిద్ధపడ్డామని కుటుంబ సభ్యులు తెలిపినట్లు వివరించారు. ఇప్పుడు ఆ కుటుంబానికి జీవనాధారం లేదని, యూనియన్ బ్యాంకులో, ప్రైవేట్‌గా చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. పెద్దమ్మాయి అనుప్రియ ప్రస్తుతం కెజిహెచ్‌లో మొదటి ఏడాది బిఎస్సీ నర్సింగ్ చదువుతోందని, ఫీజ రూ.16 వేలు చెల్లించాల్సి ఉందని, రెండవ అమ్మాయి మానస ప్రయివేటు కాలేజీలో ఇంటర్ చదువుతోందని, ఏడాదికి బస్సుకు రూ.7 వేలు చెల్లించాలని తెలిపారు. ఆ ఇద్దరి పిల్లల చదువులు కూడా కొనసాగడం కష్టంగా మారిందని వివరించారు. అప్పుల వల్ల భార్య మానసిక స్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉందన్నారు. కుటుంబ పోషణ కూడా చేసుకోలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ స్థితిలో ఆ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

అప్పులు రద్దుచేయాలి : జగ్గునాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కొమ్మూరు చిన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు విజ్ఞప్తిచేశారు. పార్టీ తరుపున వినతిపత్రం సమర్పించారు. తక్షణం జోక్యం చేసుకొని ఆ కుటుంబానికి ఉన్న అప్పులను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కరోనాకు రెండు నెలల ముందు కుటుంబ పోషణ కోసం కుటుంబ యజమాని అప్పులు చేశారని, ఆ తరువాత అవి పెరిగి ఆర్థిక కష్టాలు చుట్టుముట్టడం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని వివరించారు. మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, పిల్లల చదువులకు అవసరమయ్యే ఫీజులు, ఖర్చులు ప్రభుత్వమే భరించాలని కోరారు.

'సిల్వర్ ఓక్స్' వేడుకల్లో పాల్గొన్న ప్రతినిధులు

నేరాలు ఘోరాలు

మద్యం సీసాలు సీజ్

ప్రజాశక్తి- కోటవురట్ల:మండలంలోని పందూరు గ్రామంలో అక్రమంగా విక్రయిస్తున్న 29 మద్యం బాటిళ్లను సోమవారం పోలీసులు సీజ్ చేశారు. పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై రమణయ్య తెలిపారు.

'సిల్వర్ ఓక్స్'లో కాయిన్స్ ఫర్ కంట్రీ

ప్రజాశక్తి -మధురవాడ : రుషికొండ సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం కాయిన్స్ ఫర్ కంట్రీ కార్యక్రమం నిర్వహించారు. సామాజికవేత్త, రూరల్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఊహా మహంతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న నాటి నుండి దాతృత్వం అలవర్చుకున్న స్కూల్ విద్యార్థులను అభినందించారు. స్కూల్ ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ, సాటి మనిషికి సహాయం చేయడమనే సామాజిక బాధ్యతను తమ విద్యార్థులకు నేర్పిస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పేదరికంలో ఉండి చదువుకు దూరమవుతున్న అనేకమంది పిల్లలకు తమ స్కూల్ పిల్లలు కాయిన్స్ ఫర్ కంట్రీ కార్యక్రమం ద్వారా సహాయం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కార్తిక్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగునీరు తరలింపు ఏర్పాటు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పాండ్రంగి పంచాయతీ పరిధి గోస్తనీలో కాజ్‌వేపై నిల్వ ఉన్న మురుగు నీరు పోయేందుకు అధికారులు ప్రత్యేకంగా తూము ఏర్పాటుచేశారు. 'మురుగు నీటిలో కాజ్‌వే చిత్రం' శీర్షికన శుక్రవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గ్రామంలో నుంచి వచ్చే మురుగునీటికి ప్రత్యేకంగా తూము ఏర్పాటు చేసి గోస్తనీ నదిలోకి రాకుండా మళ్లించారు. దీంతో కాజ్‌వే పరిశుభ్రంగా మారి రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేస్తున్నారు.

మురుగునీరు పోయేందుకు ఏర్పాటుచేసిన తూము

జిఒ కాపీలను దగ్ధం చేస్తున్న యుటిఎఫ్ నేతలు

ఉపాధ్యాయుల అప్రెంటిస్ జిఒ కాపీలు దగ్ధం

ప్రజాశక్తి -ఆనందపురం : అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జిఒ కాపీలను ఆనందపురం ఎంఆర్‌సి వద్ద సోమవారం యుటిఎఫ్ ఆధ్వర్యాన దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ, సుదీర్ఘకాలం పోరాడి రద్దు చేయించుకున్న అప్రెంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించడం దుర్మార్గపు చర్య అన్నారు. ఇప్పటికే ఆరేళ్లగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల కాకపోవడం, ఇప్పుడు నోటిఫికేషన్ ఇచ్చినా తక్కువ సంఖ్యలో పోస్టులు ఉండటంతో తీవ్ర ఆందోళనలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయులకు అప్రెంటిస్ పునరుద్ధరణ మరింత ఆందోళన కలిగించే అంశం అన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు జగన్మోహన్, మండల కోశాధికారి గిడుతూరి రాజా, రమ్య, శుభలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం ఉన్నత పాఠశాలలో 2000-01 ఏడాది పదోతరగతి చదివిన విద్యార్థులు సోమవారం 20 సీలింగ్ ఫ్యాన్లను పాఠశాలలో ఉపాధ్యాయులకు అందజేశారు. గుజరాత్ వేదికగా జరగనున్న జాతీయస్థాయి పరుగు పందెంలో పాల్గొననున్న బి.శైలజకు రూ.2 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రామకృష్ణ పట్నాయిక్, సత్యనారాయణ, ఖజీయా, పూర్వ విద్యార్థుల ప్రతినిధులు పాల్గొన్నారు.

అవరోధాలను అధిగమించాలి

శిక్షణ ప్రారంభంలో మాట్లాడుతున్న అదనపు ఎస్‌పి విజయభాస్కర్

ప్రజాశక్తి - ఆరిలోవ : రాబోయే ఎన్నికల నిమిత్తం శారీరకంగా, మానసికంగా చురుకుగా ఉండి, ఎటువంటి అవరోధాలనైనా సమర్థవంతంగా అధిగమించే విధంగా వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని జిల్లా అదనపు ఎస్‌పి బి.విజయభాస్కర్ చెప్పారు. కైలాసగిరి పోలీసు కవాతు మైదానంలో ఏటా జరిగే జిల్లా సాయుధ బలగాల సిబ్బంది వార్షిక సమీకరణ రీఫ్రెష్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పలు కీలక సేవలు అందించే సంక్లిష్ట విభాగమే ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఉద్యోగ విరామ సమయంలో దొరికే సమయాన్ని కుటుంబంతో సరదాగా గడుపుతూ, పిల్లల క్రమశిక్షణ, వారి విద్యాభ్యాసం, పురోగతి తదితర అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎఆర్ జిల్లా అదనపు ఎస్‌పి సత్తిరాజు మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చి ఉత్సాహపరిచిన అదనపు ఎస్‌పికి ధన్యవాదాలు తెలిపారు. వార్షిక సమీకరణలో పొందుపరిచిన అంశాలను, మెళుకువలను నేర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు డిఎస్‌పి పి.నాగేశ్వరరావు, ఎఆర్ ఇన్‌స్పెక్టర్లు సతీష్, అరవింద్ కిషోర్, ఆర్ఎస్ఐలు ఆదినారాయణ, నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం బంటుపల్లి వారి కళ్లాలు పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. కాలనీ పరిధిలో రూ.63.40 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, రామాలయం వద్ద రూ.8 లక్షలతో రోడ్డు పనులకు శంకుస్థాపనచేశారు. అనంతరం జగనన్న కాలనీలో 82 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీ పరిధిలో సంక్షేమం, అభివృద్ధి పనులకు ఇప్పటివరకు రూ.8.70 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. జగనన్న కాలనీ స్థలంలో బోర్లను తక్షణమే వేయించాలని ఎంపిడిఒ అప్పలనాయుడుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు, తహశీల్దార్ హేమంత్ కుమార్, ఎంపిడిఒ అప్పలనాయుడు, హౌసింగ్ ఎఇ శ్యామ్, వైసిపి నాయకులు శ్రీనివాసరావు, బంక సత్యం, జడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అవంతిలో ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం

సెంటర్‌ను ప్రారంభిస్తున్న ముత్తంశెట్టి

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్‌లో బిఎస్ఎన్ఎల్ సహకారంతో ఏర్పాటుచేసిన ఇంక్యుబేషన్ సెంటర్‌ను అవంతి విద్యా సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థులు సొంత స్టార్టప్‌లను ప్రారంభించేందుకు, ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పొందేందుకు ఇంక్యుబేషన్ సెంటర్ ఉపయోగ పడుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, డిమాండ్‌కు అనుగుణంగా పరిశ్రమల్లో విద్యార్థులు వారి ఆలోచనలను సంబంధిత సెంటర్‌లో ఆవిష్కరించి అమలు చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి.ఆడమ్, డిజిఎం డాక్టర్ ఎం.సత్యప్రసాద్, ఎజిఎం శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌ల కోసం వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : గోస్తనీపై చెక్‌డ్యామ్‌లను పునర్నిర్మించాలని జోనల్ కమిషనర్ జి.శైలజవల్లికి టిడిపి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి పిట్టా సురేష్ సోమవారం వినతిపత్రం అందజేశారు. గతంలో చిట్టివలస వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్ శిథిలమైపోవడంతో సముద్రపు నీరు గోస్తనీలో కలిసి ఉప్పునీరుగా మారుతోందని పేర్కొన్నారు. అలానే హైవేకు ఆనుకుని నిర్మించిన చెక్‌డ్యామ్ కూడా శిథిలమవడంతో తాటిపూడి డ్యామ్ నుంచి విడుదలైన నీరు బోరు బావుల్లో నిల్వ ఉండడం లేదన్నారు. చెక్‌డ్యామ్‌లను నిర్మించి తాగునీటి ఎద్దడిని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిట్ట వెంకటరావు, పల్ల అప్పలకొండ, పిట్ట రామారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వార్డు అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి -భీమునిపట్నం : నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులను పార్టీ జిల్లా అధ్యక్షులు జి.గోవిందరాజులు నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు అందజేశారు. ఒకటో వార్డు అధ్యక్షులుగా టి.భాస్కరరావు, రెండో వార్డుకు కె.సన్యాసిరావు, మూడో వార్డుకు నిమ్మకాయల పైడిరాజు, 5వ వార్డు అధ్యక్షునిగా బ్రహ్మం నియమితులైనట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు టి రామదాసు, పల్లా వెంకటరావు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ మేరకు నియామక పత్రాలు అందజేశారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి -గాజువాక

సమస్యలు పరిష్కరించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన గాజువాక జోనల్ కార్యాలయం వద్ద సోమవారం కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ గాజువాక జోన్ సెక్రటరీ గొలగాని అప్పారావు, సిఐటియు నాయకులు ఎం.రాంబాబు మాట్లాడుతూ, కార్మికుల పెండింగ్ సమస్యలపై సిఐటియు ఎన్నిసార్లు ఒత్తిడిచేసినా జివిఎంసి అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. రాత్రి సేవలు చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఐదు నెలల నుంచి బకాయి జీతాలు చెల్లించలేదని తెలిపారు. పలు వార్డుల కార్మికులకు ఆప్కాస్ ద్వారా ఐడి బ్యాడ్జీలు నేటికీ అందలేదన్నారు. డెత్, సిక్, లాంగ్ ఆబ్సెంట్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఆప్కాస్‌లో విలీనం కాకముందు బకాయి హెల్త్ అలవెన్స్ కార్మికులకు రాలేదని తెలిపారు. ప్రతినెలా గాజువాక జోనులో కొంతమంది కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీతాలు పడటంలేదని పేర్కొన్నారు. 2022 సంవత్సరం నుంచి నేటి వరకు జీతాల కోసం సప్లమెంటరీ బిల్లు పెట్టినా కార్మికుల ఖాతాలో జమ కాలేదన్నారు. జోనల్ ఆఫీస్‌లో గుమస్తాలుగా, డఫేదార్లుగా పనిచేస్తున్న పారిశుధ్యం కార్మికులందరినీ ఫీల్డ్‌వర్క్‌కు బదిలీ చేయాలని కోరారు. ఈ ధర్నాలో గణేష్, లక్ష్మి, దివ్య, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎం.రాంబాబు, గొలగాని అప్పారావు

వైసిపి కార్యకర్తకు జియ్యాని పరామర్శ

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 57వ వార్డు పరిధి దుర్గాపురం గ్రామ మాజీ ప్రెసిడెంట్, వైసిపి కార్యకర్త దమ్ము గోవింద్ అనారోగ్యంతో కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సోమవారం అక్కడికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గోవింద్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

'శ్రీ చైతన్య'లో క్రీడా సంబరాలు

ప్రజాశక్తి -కరాస: ఎన్ఎడిలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో క్రీడా ఉత్సవాలను వైజాగ్ సిటీ రీజనల్ ఇంచార్జి అహ్మద్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్ జె.మహేష్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో విద్యార్థులు టెలివిజన్, కంప్యూటర్, మొబైల్ ఫోన్స్ ముందు గడపడం వల్ల ఊబకాయం, దృష్టిలోపం ఎదుర్కోవాల్సి వస్తోందని, దీనిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ, ప్రీప్రైమరీ ఇంచార్జిలు బి.సోనియా, జి.శ్రీవాణి, డీన్ టి.సురేష్, ఎస్ బ్యాచ్ ఇంచార్జి ఎల్.లక్ష్మి మాధవి, పిఇటిలు రామారావు, నాగేశ్వరరావు, ఎఐ సూర్యనారాయణ, పాల్గొన్నారు.

పేద ముస్లిములకు బాసట

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం కుటుంబాలకు రాజకీయాలకతీతంగా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ బాసటగా నిలుస్తుందని కమిటీ గౌరవాధ్యక్షుడు అబ్దుల్ మునీర్, అధ్యక్షుడు హైదారాలి సింకా, ఐహెచ్ ఫారుఖి, మహ్మద్ నజీర్ తెలిపారు. మునగపాకకు చెందిన ఓ నిరుపేద ముస్లిం వధువుకు సోమవారం న్యూ కాలనీ సింకా గ్రాండ్స్‌లో సొసైటీ తరపున ఘనంగా వివాహాన్ని (నిఖా) జరిపించారు. గాజువాక గౌసియా మసీదు ఇమామ్ అతహూర్ రెహమాన్ ఖాజీగా వ్యవహరించి నిఖా జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, తమ సొసైటీ ఏర్పడిన నుంచి నేటి వరకు నిరుపేద ముస్లిములకు అండగా నిలుస్తున్నామన్నారు. ముస్లిముల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రకటించినా అమలుకు నోచుకోవడం లేదన్నారు. తమ వాణిని వినిపించేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ముస్లిములకు ప్రాధాన్యత కల్పించి ఈ ఎన్నికల్లో సీట్లను కేటాయించాలని కోరారు. జిల్లాలో ఉన్న నిరుపేద ముస్లిములు ఎటువంటి సహాయానికైనా తమను సంప్రదిస్తే వారి సంక్షేమానికి సొసైటీ కృషి చేస్తుందని తెలిపారు. చిన రెహ్మాన్, హాజీ మీర్ అబ్బాస్ హుసేన్, హాజీ సయ్యద్ అమీర్ ఖాన్, అహ్మద్ వల్లీ, హబీబ్, రహ్మతుల్లా, షరీఫ్, లుక్మాన్, అస్గర్ అలీ తదితరులు పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.

61, 62 వార్డుల్లో 'వికసిత్ భారత్'

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 61, 62 వార్డులకు సంబంధించి మల్కాపురం మరిడిమాంబ కల్యాణ మండపంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ సాల్మన్ ఆరోక్యరాజ్ హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఉజ్వల పథకం ద్వారా లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్, సిలిండర్, రెగ్యులేటర్లను అందించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కె.సురేంద్రమోహన్, పాలిమేర శ్రీనివాసరావు, దాడి రమేష్, కొక్కిలిగాడ విజయబాబు, పంచదార అప్పలరాజు, తెప్పల సతీష్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పలు స్టాళ్లను ఏర్పాటుచేశారు.

100 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, చిప్పాడ డివీస్ ఆధ్వర్యాన సోమవారం పెదనాగమయ్యపాలెం ఎంపిపి పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పెదనాగమయ్యపాలెం, పాతపాలెం, చిన్న నాగమయ్యపాలెం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులకు భీమిలి ప్రభుత్వాసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వై.కల్యాణి వైద్య పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎం.శివాజీ, సిఎస్ఆర్ అధికారి సురేష్‌కుమార్, ప్రతినిధులు శ్రీనివాస్, కె.నరసింహ, పి.నాయుడు, ప్రధానోపాధ్యాయులు రమణ, విమల, స్వాతి, వైసిపి నాయకులు బి.దుర్గారావు, ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 7 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనలో జోనల్ కమిషనర్ జి.శైలజవల్లికి 7 అర్జీలు అందాయి. ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాలకు సంబంధించిన చెరో 2, రెవెన్యూ విభాగానికి సంబంధించి 3 అర్జీలు అందాయి. వీటిని తదుపరి చర్యల నిమిత్తం ఆయా అధికారులకు పంపించినట్లు జోనల్ కమిషనర్ తెలిపారు.

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ముకేష్‌కుమార్ మీనా

పోలింగ్ స్టేషన్లను పరిశీలిసున్న ముకేష్‌కుమార్ మీనా, కలెక్టర్

ప్రజాశక్తి-యంత్రాంగం

సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని పలు పోలింగ్ స్టేషన్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పరిశీలించారు. ఎఆర్ఒల శిక్షణ కార్యక్రమం నిమిత్తం సోమవారం విశాఖ విచ్చేసిన ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునతో కలిసి వసంతబాల పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అక్కడ కల్పించిన వసతులపై ఆరా తీశారు. అన్ని చోట్ల వికలాంగులు సులభంగా కేంద్రం లోపలకు చేరుకునేందుకు అనువుగా ర్యాంపులు ఉండాలని, విద్యుత్తు సౌకర్యం, తాగునీటి వసతి, ఫ్యాన్లు ఇతర వసతులు తప్పకుండా కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ డి.అఖిల, స్థానిక రెవెన్యూ అధికారులు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో 86, 87 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా పరిశీలించారు. ఎన్నికల షెడ్యూలు త్వరలో రానున్న నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ హేమంత్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గెడ్డలోని చెత్తను తొలగిస్తున్న జివిఎంసి సిబ్బంది

చెత్త తొలగింపు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు పరిధి చెన్నూర్తు మసీదు వద్ద గెడ్డలో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ కార్మికులు సోమవారం తొలగించారు. 'పేరుకుపోయిన చెత్తతో పరేషాన్!' శీర్షికన ప్రజాశక్తిలో శనివారం ప్రచురితమైన కథనానికి జివిఎంసి అధికారులు స్పందించారు. గెడ్డలో ఉన్న చెత్తను సోమవారం తొలగించినట్లు వార్డు సెక్రటరీ విహారిక తెలిపారు.

ఎన్ఎడి సిఇ యూనియన్ గెలుపు

విజయోత్సవంలో ఎన్ఎడి సిఇ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి- గోపాలపట్నం, కరాస : భీమునిపట్నంలో జరిగిన వర్క్స్ కమిటీ ఎన్నికలలో మూడు సీట్లనూ ఎన్ఎడి సిఇ యూనియన్ సభ్యులు గెలుపొందారని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. కార్మికుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎన్ఎడి సిఇ యూనియన్‌కు కార్మికులు వరుస విజయాలతో పట్టం కడుతున్నారన్నారు. ఇటీవల జరిగిన కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలోను విజయానందించడమే కాకుండా, గత నెల 30వ తేదీ జరిగిన వెరిఫికేషన్ ఎన్నికల్లో కూడా యూనియన్ విజయం సాధించిందని తెలిపారు. భీమునిపట్నంలో మొట్టమొదటిసారిగా జరిగిన వర్క్స్ కమిటీ ఎన్నికలలో యూనియన్ తరపున నాయక్, గణేష్, రవిని అత్యధిక మెజారిటీతో కార్మికులు గెలిపించారని పేర్కొన్నారు. కార్మికులు ఇచ్చిన ఈ బాధ్యతతో కార్మిక హక్కులకై రానున్న రోజుల్లో మరింత పోరాడుతామని చెప్పారు కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ నూకరాజు, యూనియన్ ప్రతినిధులు, కో-ఆపరేటివ్ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పద్మనాభనగర్' అధ్యక్షులుగా సోములు

నందవరపు సోములు

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు పరిధి పద్మనాభనగర్‌లోని శ్రీ పద్మనాభనగర్ గ్రామ అభ్యుదయ యువజన సేవా సంఘం అధ్యక్షులుగా నందవరపు సోములు నియమితులయ్యారు. గడిచిన 35 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి విశేష కృషిసల్పిన శ్రీ పద్మనాభనగర్ గ్రామాభ్యుదయ యువజన సేవా సంఘం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి అందరి మన్ననలు పొందింది. విశాఖ జిల్లా ఉత్తమ సేవా సంఘంగా ఎంపికై జిల్లా కలెక్టర్‌చే ప్రశంసలు పొందింది. అలాంటి సంఘానికి అధ్యక్షులుగా నందవరపు సోములు ఎంపికయ్యారు. నందవరపు సోములు ప్రస్తుతం మదర్‌థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులుగా, శ్రీ బాపూజీ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులుగా, శోభన్‌బాబు సేవా సంఘం అధ్యక్షులుగా, కళా సేవా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులుగా, పలు యువజన, మహిళా సేవా సంఘాలకు గౌరవాధ్యక్షులుగా ఉంటున్నారు. బడుగు బలహీన వర్గాల సంఘాలు, కార్మిక సంఘాలకు గౌరవ సలహాదారులుగా ఉన్నారు.

పెందుర్తి అసెంబ్లీ సీటుకు విన్నకోట దరఖాస్తు


పెందుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు చేస్తున్న విన్నకోట

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విన్నకోట రాము ఆంధ్ర రత్న భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. గడిచిన 30 సంవత్సరాలుగా షిప్‌యార్డులో ఉద్యోగం చేశానని, ఐఎన్‌టియుసిలో పదేళ్లుఆఫీస్ బేరర్‌గా, పెందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా, పెందుర్తి అసెంబ్లీ కో-ఆర్డినేషన్ సభ్యులుగా చేసిన అనుభవం ఉందని వివరించారు. గతంలో 97వ వార్డు కార్పొరేటర్ కూడా పోటీ చేశానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు ఆయన చెప్పారు

ప్రజాశక్తి 5
మంగళవారం 13 ఫిబ్రవరి 2024

ఉప్పెనలా వెల్లువెత్తిన నిరసన

- అచ్యుతాపురం, అనకాపల్లి రోడ్డు పునర్నిర్మించాలని ఆందోళన
- మూడు మండలాలను కలుపుతూ భారీ మానవహారం
- ఊరూరా కదిలిన జనం ..చేయిచేయి కలుపుతూ సంఘీభావం
- పది రోజుల్లో స్పందించకుంటే నిర్బంధం తప్పదని హెచ్చరిక

అచ్యుతాపురంలో ఆందోళన చేస్తున్న పోరాట కమిటీ నేతలు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : శిథిలావస్థకు చేరిన అచ్యుతాపురం, అనకాపల్లి ప్రధాన రహదారిని పునర్నిర్మించాలని, ఈ మార్గంలో భారీ వాహనాలను నియంత్రించాలని కొన్నాళ్లుగా రహదారి పునర్నిర్మాణ సాధన కమిటీ చేపడుతున్న ఆందోళన సోమవారం ఉధృతం చేసింది. అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి మండలాల నుంచి ఊరూరా ఉప్పెనలా కదిలిన జనం, ప్రధాన రహదారిపైకి చేరుకుని, సాధన కమిటీ పోరాటానికి చేయిచేయి కలుపుతూ సంఘీభావంగా మూడు మండలాల పొడుగునా రోడ్డు వెంబడి ఇరువైపులా నిల్చుని భారీ మానవహారంగా ఏర్పడ్డారు. రాజకీయ నేతలంతా స్వచ్ఛందంగా మద్దతు తెలపగా, ప్రజలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్మికులు, కర్షకులు, మహిళలు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. భారీ స్థాయిలో రహదారులపై నిల్చుని మానవహారం చేయి చేయి కలిపి మానవహారంగా నిలుచున్నారు. ఆందోళనలో సిపిఎం, అనుబంధ ప్రజాసంఘాలు కీలకంగా ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొన్నాయి.

అచ్యుతాపురం మండల కేంద్రంతోపాటు కొండకర్ల జంక్షన్,, హరిపాలెం గాంధీ బొమ్మ ఆవరణలో తిమ్మరాజుపేటలో రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఆవరణలో తదితర గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన ఆందోళన, సుమారు రెండు గంటలపాటు ఆందోళనకారు లంతా మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అధ్వాన రహదారి వల్ల పడుతున్న కష్టాలను నినదిస్తూ, ప్రభుత్వం, నేతలు, అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆందోళన చేపట్టారు. ఏళ్ల తరబడి అధ్వాన రహదారితో తరచూ ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోవడంతోపాటు, అనుదినం రాకపోకలకు పడుతున్న కష్టాలపై ప్రభుత్వయంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు పాడవ్వడమే కాకుండా, కాలుష్యం దెబ్బకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. సెజ్‌లకు ప్రత్యేక రహదారులు ఏర్పాటు చేస్తామన్న నేతల హామీలను గాలిలో కలిపిసోయాయని గుర్తుచేశారు. అనకాపల్లి అచ్యుతాపురం రహదారి పునర్నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ కాంగ్రెస్ రామ సదాశివరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో సిపిఎం నేతలు ఆర్ రాము, కర్రి అప్పారావు, బుద్ద రంగారావు, కె సోమ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు శరగడం శివ బాపు నాయుడు, కాంగ్రెస్ సూర్యనారాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి బుద్ద రామ్‌కుమార్, భీశెట్టి రాము, మారిశెట్టి పరదేశి నాయుడు, ఎస్ కనుమనాయుడు, చొప్ప రమణ, రేవిడి కష్ణ, ఆడారి రామకష్ణ, కాంగ్రెస్ రామ అప్పలనాయుడు, మహిళలు, యువతలు, ఆటో యూనియన్ నాయకులు, ప్రయాణికులు, ప్రజలు భారీ మానవహారంలో పాల్గొని, నినదించారు.

నాగులపల్లిలో...

మునగపాక: అచ్యుతాపురం పునర్నిర్మాణం చేపట్టాలన్న డిమాండ్‌తో నాగులపల్లి జంక్షన్‌లో వందలాది మంది మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు పునర్నిర్మాణానికి ప్రజలందరూ బిగించాలన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడుకోవడం కోసం భవిష్యత్తులో అవసరమైతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేద్దామని, రోడ్డు నిర్మాణాన్ని సాధించుకుందామని పిలుపునిచ్చారు.గ్రామ పెద్దలు ఎల్లపు భాస్కరరావు, నాయకులు పాల్గొన్నారు.

ఒంపోలులో..

ఒంపోలులో గ్రామ సర్పంచ్ సూరిబాబు నేతృత్వంలో మానవహారం నిర్మించి, నిరసన తెలిపారు.ఉలింగల గోవిందు యువకులు పాల్గొన్నారు.

కలెక్టరుకు వినతిపత్రం అందజేత

అనకాపల్లి బైపాస్ నుండి అచ్చుతాపురం శిథిలమైన రోడ్డును పునర్నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా పది రోజులుగా చేసిన సంతకాల సేకరణ పత్రాలను సోమవారం కలెక్టరేట్లో స్పందనలో జిల్లా కలెక్టరు రవిపటాన్‌శెట్టికి అందజేశారు. ప్రభుత్వపరంగా వెంటనే స్పందించి, రోడ్డు పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలన డిమాండ్ చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం వెంటనే టెండర్లు పిలిచిందని, త్వరలో రోడ్డు వేస్తామని హామీనిచ్చారు

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నేతలు, ఆందోళనకారులు

అనకాపల్లి బైపాస్ రోడ్డు జంక్షన్‌లో...

అనకాపల్లి : అనకాపల్లి, అచ్చుతాపురం ప్రధాన రహదారి పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని సిఐటియు అనకాపల్లి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి బైపాస్ వద్ద మానవహారం నిర్మించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోతుల మయమైన అనకాపల్లి బైపాస్ నుండి అచ్యుతాపురం ప్రధాన రహదారి పదిహేనేళ్లగా వాహనదారులు, ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తూ, తరచూ ప్రమాదాలతో ప్రాణాలు పోతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రోడ్డు ధ్వంసానికి కారణమైన సెజ్ లోని కంపెనీల అతి భారీ వాహనాలను తక్షణమే నిషేధి ంచాలన్నారు. ఇదే మార్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నా రోడ్డు దుస్థితిని పట్టించుకోలేదన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ .శంకరరావు, గంటా శ్రీరామ్ బి.ఉమా మహేశ్వరరావు కాళ్ల .తేలయ్య బాబు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివాజీ రాము చలపతి అప్పారావు పాల్గొన్నారు.

అనకాపల్లి బైపాస్ జంక్షన్‌లో రాస్తారోకో

కొండకర్ల జంక్షన్‌లో నినాదాలు చేస్తూ ఆందోళన

పది రోజుల్లో స్పందించకుంటే నిరవధిక నిర్బంధం

మునగపాక: అనకాపల్లి, అచ్యుతాపురం అధ్వానరోడ్డు పునర్నిర్మాణ పనులు పదిరోజుల్లో ప్రారంభించకుంటే, ఈ మార్గంలో వాహన రాకపోకలను నిరవధికంగా నిర్బంధిస్తామని పోరాటకమిటీ నేతలు హెచ్చరించారు. అఖిలపక్ష రహదారి పునర్నిర్మాణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు, నాగులపల్లి, ఒంపోలు, మునగపాక తిమ్మరాజుపేట తదితర గ్రామాల్లో ప్రజలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. మునగపాకలో భారీ మానవహారంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ, శిథిలమైన రోడ్డుతో ఏళ్లతరబడి ఈ ప్రాంత ప్రజలు నరకాన్ని చూస్తున్నా ప్రభుత్వాలు చోద్యంచూడడం దుర్మార్గమన్నారు. పరవాడ, రాంబిల్లి సెజ్‌ల్లోని కంపెనీలకు భారీ వాహనాల రాకపోకలు ఇదే మార్గంలో నిత్యం సాగుతుండడం వల్ల రోడ్డు శిథిలమైందని, ఆయా కంపెనీల సిఎస్ఆర్ నిధులతో రోడ్డు మరమ్మతులు, పునర్నిర్మాణం చేపట్టే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమన్నారు. గోతులమయమైన రోడ్డుతో నిత్యంప్రమాదాలతో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోని ధోరణి ప్రమాదకరమన్నారు. ఇప్పటికైనా స్పందించకుంటే తీవ్రపరిణామాలుం టాయని హెచ్చరించారు. ఆందోళనలో సిపిఎం నేతలు ఆళ్ల మహేశ్వరరావు, ఎస్ బ్రహ్మాజీ, వి వి శ్రీనివాసరావు, కర్రి.అప్పారావు పాల్గొన్నారు.

అనకాపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుల్లూరి పైడారావు, దాడి ముసలినాయుడు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల సమస్యలు, కష్టాలపై ప్రభుత్వానికి కనీసం చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా అచ్యుతాపురం, అనకాపల్లి రోడ్డును విస్తరించి, శాశ్వత ప్రాతిపదికన పటిష్టంగా ఉండేలా పునర్నిర్మాణం చేపట్టాలన డిమాండ్ చేశారు. మానవహారంలో టిడిపి నాయకులు మెల్లేటి సత్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరుశురాం, మునగపాక మాజీ గ్రామ సర్పంచ్ టెక్కలి రమణబాబు, ఆడారి మహేష్, ప్రసాద్, ఏవి సత్యనారాయణ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

మానవహారంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై స్పందించరా..?

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

గ్రావెల్ అక్రమ తవ్వకాలను పరిశీలిస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి - పరవాడ: మండలంలో ఎపిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో, పరవాడ రెవిన్యూ సర్వేనెంబర్ 11లో అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలిపివేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం అక్రమ తవ్వకాలకు పాల్పడిన ప్రాంతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎపిఐఐసి జెడ్ఎం, మంత్రి అమర్నాథ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యలు చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో దీనిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపైనా, వారికి సహకరించిన వారిపైనా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించకుంటే ఆందోళన తప్పదనిహెచ్చరించారు.

ఫోరస్ కంపెనీలో కార్మికుడు మృతి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : పోరస్ పరిశ్రమలో స్టోర్ హెల్పర్‌గా విధి నిర్వహణలో ఉన్న గజ్జి చినఅప్పారావు (49) సోమవారం అకస్మాత్తుగా మృతి చెందాడు. ఏ షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న చిన్న అప్పారావు. ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి కార్మికులు చూసేసరికి ప్రాణాలు కోల్పోయాడు. కాగా విధి నిర్వహణలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.50లక్షల పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము డిమాండ్ చేశారు. సంఘటనా స్థలిని సందర్శించి, కార్మికుడి మృతిపై వివరాలు సేకరించారు.

బాధిత కుటుంబానికి రూ.9.50లక్షల పరిహారం

ఫోరస్ కంపెనీలో అకస్మాత్తుగా మరణించిన కార్మికుడు చినఅప్పారావు కుటుంబానికి రూ.9.50లక్షల పరిహారం ఇచ్చేందుకు కంపెనీ యాజమాన్యం అంగీకరించింది. సిఐటియు నేత రాము ఆధ్వర్యంలో యాజమాన్య ప్రతినిధులతో జరిపిన చర్చల్లో నగదు పరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉపాధి, మృతుని భార్యకు పెన్షన్ వచ్చేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

ఒక్క ఛాన్సిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

మాట్లాడుతున్న వైసిపి సమన్వయకర్త భరత్ కుమార్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎమ్మెల్యేగా తనకు ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రూపురేఖలను మారుస్తామని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక విజయ రెసిడెన్సీలో విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ఇప్పటికే అభివృద్ధి చెందిందని, తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎపిఐడబ్ల్యుసి చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, ఎంపిపిగొర్లి సూరిబాబు, ఎఎంసి చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, దంతులూరి శ్రీధర్ రాజు,కొణతాల మురళీకష్ణ, సూరిశెట్టి రమణ అప్పారావు, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ బొడ్డేడ లక్ష్మి నరసింహ, బొడ్డేడ శివ, కలగా గున్నయ్య నాయుడు, గైపూరి రాజు, దాడి నారాయణరావు, కె ఎం నాయుడు, సకల గోవిందు, జాజుల రమేష్, ఉగ్గిన అప్పారావు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి అంటూ మోసం

అరకొర పోస్టులతో నోటిఫికేషన్ జారీ
నిరుద్యోగులను బురిడీ కొట్టిస్తున్న సిఎం జగన్
ఎన్నికల స్టంట్ అంటూ పీలా గోవింద ఫైర్

ప్రజాశక్తి- అనకాపల్లి : ఐదేళ్లగా అదిగోఇదిగో అంటూ ఊరిస్తూ, ఇపుడు ఎన్నికల వేళ లబ్ధిపొందేందుకు అరకొర పోస్టులతో నిరుద్యోగులను మోసగించేందుకు ప్రభుత్వం డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసిందని, ఇది జగన్ రెడ్డి ఎన్నికల స్టంట్ అని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఏటా జాబు కేలెండర్, మెగా డిఎస్‌సి హామీలను అటకెక్కించి, సిఎం జగన్‌రెడ్డి లక్షలాది మంది యువతను మోసం చేశాడని ఆరోపించారు.

డిఎస్‌సి, టెట్ అభ్యర్థుల అర్హత వయస్సు 47ఏళ్లకు పెంచాలని గవర్నర్‌ను రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 18,520 టీచర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సి, టెట్‌ల మధ్య కేవలం 35రోజులే వ్యవధి ఉన్నందున ఉద్యోగార్థులు ఒత్తిడితో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు..గత ప్రభుత్వాలు ఆయా పరీక్షలకు కనీసం 150 రోజులు సమయమిచ్చాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పచ్చికూర రాము, కర్రి బాబీ,సేనాపతి స్వరూప, ముప్పల సూర్య, ఆళ్ళ జగన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

ఫ్లోరోసిస్ బాధితురాలికి వీల్‌చైర్

వీల్ చైర్స్ అందిస్తున్న దిలీప్‌కుమార్

ప్రజాశక్తి -అనకాపల్లి : తుమ్మపాల పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ నసరత్ షమీం ఆధ్వర్యంలో ఎంపిపి గొర్లి సూరిబాబు అధ్యక్షతన సోమవారం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. వివిధ అంశాలపై అభివృద్ధి కమిటీ చర్చించారు. అలాగే ఫ్లోరోసిస్ బాధితులకు వీల్‌చైర్స్‌ను రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, ఎంపిపి సూరిబాబు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపివిల్లూరు కుమారి చంద్రశేఖర్, సర్పంచ్‌లు తట్టా పెంటయ్య నాయుడు, పసుపులేటి లక్ష్మీరామకృష్ణ, ఎంపిటీసీలు పన్నీరు కొండలరావు, పంచదారల కన్నారావు వైస్ సర్పంచ్ చదరం చిన్న ,మాజీ వైస్ సర్పంచ్ శ్రీను, డాక్టర్ ఎ.విశ్వనాథం, డాక్టర్ శారద, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

'బూడి' మాటలన్నీ బూటకమే : పైలా

ప్రజాశక్తి- దేవరాపల్లి : వెనుకబాటుకు కేరాఫ్ అడ్రస్‌గా మాడుగుల నియోజకవర్గాన్ని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మార్చేశారని టిడిపి సీనియర్ నేత పైలా ప్రసాదరావు మండిపడ్డారు. నియోజకవర్గంలో నిధుల దుర్వినియోగంలోను అడ్డగోలు సంపాదనలోను బూడి తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నారన్నారు. పంచాయతీల నిధులతోనూ, కేంద్రగ్రాంటులతో చేపట్టే పనులను కూడా తానే చేశానని బూడి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వుందన్నారు. తన నివాస ప్రాంతానికి చేరువలో కొన్ని రహదారులు తప్ప నియోజకవర్గంలో ఏం అభివృద్ధి పనులు చేపట్టారో బూడి చెప్పాలని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రిగా తన సొంత ఖజానాను నింపుకున్నారే తప్ప, ఓట్లేసిన ప్రజలకు బూడిదే మిగిల్చారని మండిపడ్డారు. మాడుగులతో సహా నాలుగు మండల కేంద్రాల్లోనూ, సంతపాలెం, కోనాంలోనూ మార్కెట్ యార్డులు, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు హామీ ఏమైందో బూడి చెప్పాలన్నారు. నియోజకవర్గంలో అధికంగా ఉన్న రైతులకు బూడి ఇచ్చిందేమీ లేదన్నారు. బూడి బూటకపు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వచ్చే ఎన్నికల్లో బూడికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మాడుగులలో తెలుగుదేశం జెండా ఎగురడం ఖాయమని పైలా ప్రసాదరావు వివరించారు.

15న జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి -అనకాపల్లి : ఈనెల 15న జివిఎంసి వుడ్‌పేట ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డిఇఒ ఎం వెంకటలక్ష్మమ్మ తెలిపారు.2022- 23 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహిస్తున్న ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ఇన్‌స్పైర్ అవార్డులలో ఎంపికైన చేసిన 131 ప్రాజెక్టులను ప్రదర్శిస్తారన్నారు. ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయ గైడు, విద్యార్థి 15 ఉదయం ఎనిమిది గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుకు సంబంధించి మూడు హార్డ్ కాపీలు, ఒక సాఫ్ట్ కాపీ సిడి రూపంలో గానీ లేదా పెన్ డ్రైవ్‌లో గానీ పెట్టి ప్రొఫార్మాతో నింపి తీసుకురావాలన్నారు.

డిఎస్‌సి అభ్యర్థులకు వయో పరిమితి పెంచాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఐదేళ్లగా ఊరిస్తూ, ఎట్టకేలకు జారీ చేసిన డిఎస్‌సి నోటిఫికేషన్‌లో అభ్యర్థులకు వయోపరిమితి పెంచాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్ట చిన్నియాదవ్ కోరారు. రాష్ట్రంలో 30 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు.

ఐదేళ్లగా నోటిఫికేషన్ జారీ చేయనందున అనేకమంది నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు వయసు మీరి అనర్హులయ్యే అవకాశం ఉన్నందున వారికి న్యాయం చేయాలని కోరారు. నిరుపేద డిఎస్‌సి అభ్యర్థులకు ప్రభుత్వపరంగా ఉచిత శిక్షణనిప్పించాలని కోరారు.

సికిల్‌సెల్ ఎనీమియా నిర్మూలన అందరి బాధ్యత

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి : సికిల్‌సెల్ ఎనీమియా నిర్మూలనను అందరి బాధ్యత కావాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన కరపత్రాలు, పోస్టర్లలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎర్ర రక్తకణాల రుగ్మతల మూలంగా వచ్చే రక్తహీనత వ్యాధి సికిల్‌సెల్, జన్యుపరంగా గిరిజన సమూహాలలో ఎక్కువగా వస్తున్నట్లు నిపుణులు తెలిపారన్నారు. ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిఎంహెచ్ఒ డాక్టర్ ఏ. హేమంత్ మాట్లాడుతూ రక్తహీనత, కళ్ళ పసుపురంగుకు మారడం, తీవ్రమైన ఒళ్ళు, కీళ్లనొప్పులు, శ్వాస ఇబ్బందులు, అలసట మొదలైన లక్షణాలు కనిపిస్తాయన్నారు. సరియైన వైద్యం, నియమబద్ధ జీవిత అలవాట్ల ద్వారా నియంత్రించ వచ్చున్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ బి.దయానిధి, కెఆర్‌సిసి ఉప కలెక్టర్ ఎ.మహేష్, ఎటిడబ్ల్యుఒ నాగ శిరీష, డిపిఒ ఆర్. శిరీషారాణి, డిఆర్‌డిఎ పి.డి. శచీదేవి, భూ సర్వే ఎడి ఎస్.గోపాలరాజా పాల్గొన్నారు.

ఎపి భవిష్యత్‌కు టిడిపి గెలుపు అవసరం

ప్రజాశక్తి- దేవరాపల్లి: ఎపిలో భావితరాల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమిని గెలిపించాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని ఎం.అలమండ గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు పోతల పాత్రునాయుడు అధ్యక్షతన విలేకరులతో మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పి.వి.జి.కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ పాదయాత్ర మంగళవారం ఉదయం బోయిల కింతాడలో ప్రారంభమై తామరబ్బా పంచాయతీలో నిర్వహిస్తామన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి శెరఖాన సూర్యనారాయణ, కర్రి నాయుడు, చింతా సాంబమూర్తి, ఈశ్వరరావు, పాత్రుడు, పాచిలి కష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నేత సూర్యనారాయణ

ఘనంగా త్రినాథ్ జన్మదిన వేడుకలు

అయ్యన్న, త్రినాథులను గజమాలతో సత్కరిస్తున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక విజయరామరాజుపేట మరిడిమాంబ ఆలయం వద్ద మాధవ్ సదన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం టిడిపి జిల్లా కార్యదర్శి 82వ డివిజన్ ఇంచార్జ్ పోలరపు త్రినాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, బిసి సాధికార రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర,దాడి రత్నాకర్, పీలా శ్రీకాంత్, విజయరామరాజుపేట గ్రామ పెద్దలు, టిడిపి జనసేన పార్టీ నాయకులు బొడ్డపు ప్రసాద్, మధంశెట్టి నీలబాబు, బొడ్డేడ జోగి నాయుడు, కాయల మురళీధర్, కొట్ని బాలాజీ, శంకర పద్మలత, సబ్బవరపు గణేష్, ఎల్లంకి సత్తిబాబు, పిట్ల రాజు, దాడి జగన్, సూరే సతీష్, పచ్చి కొర్ల రాము, ఆకుల నానాజీ, శ్రీరామదాసు, తాడి రామకష్ణ, మళ్ళ శ్రీను, బర్నికాన రాము, పొలిమేర ఆనంద్, బొడ్డేడ దేవయ్య, పీలా లోకేష్, కోయిలాడ గణేష్, ఎర్రంచెట్టి వెంకట్, బెల్లాన శ్రీనివాసరావు, ఎస్. భానుచందర్ (అఖి), దొడ్డి రాము, ముప్పిడి మణికంఠ, రియాజ్, గణేష్, కిరణ్ పాల్గొని, త్రినాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి -అచ్యుతాపురం : అచ్యుతాపురం సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉదయం 10:30 గంటలకు విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార పోరం సమావేశం జరుగుతుందని ఎపిఇపిడిసిఎల్ అనకాపల్లి డివిజన్ ఆపరేషన్స్ ఇఇ కె రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ బి సత్యనారాయణతోపాటు విద్యుత్‌శాఖ అధికారులు జగన్నాధరావు, ఎం శ్రీనివాస్, డాక్టర్ ఆర్.సురేంద్రకుమార్ హాజరవుతారని, వినియోగదారులు సమస్యలు, సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తెలపాలని సూచించారు.

బాలికలకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -అచ్యుతాపురం : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చెన్నై ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి, వెనకబడిన తరగతుల ఆడపిల్లలకు అచ్యుతాపురం ప్రశాంతి ఐటిఐలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లాలం వెంకటరావు తెలిపారు. డేటా ఎంట్రీ అండ్ ఆఫీస్ అసిస్టెంట్, కంప్యూటర్ అప్లికేషన్ అకౌంటింగ్ అండ్ పబ్లిషింగ్ అసిస్టెంట్, ఐటీ జీరో లెవెల్ కోర్సుల విద్యార్థినులకు ఉచిత శిక్షణనిస్తారన్నారు, ఒక్కో కోర్సులో ఎస్‌సి, ఎస్‌టిలకు చెరో 12సీట్లు, ఐబిసిలకు ఆరు సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు కనీసం పదో తరగతి పాసై, 18ఏళ్ళ నిండినవారై ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 8500940813 ఫోన్‌నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలి - ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి- సబ్బవరం :దళితుల వర్గీకరణ రిజర్వేషన్ ఉద్యమం చివరి దశకు చేరుకుందని, సుప్రీంకోర్టు తుదితీర్పుతో ఎస్‌సిలలోని 59 ఉపకులాలకు న్యాయం జరుగుతుందని ఎంఆర్‌పిఎస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక సాయినగర్ లో పెందుర్తి నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ ఇందుగుబిల్లి గోపి ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గొటివాడ స్వామ్రాట్ కుమార్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య ముఖ్య సలహాదారు దువ్వ దుర్గారు బొర్రా జయరాజు, నీటిపల్లి గౌరి, మారెడుబుడి కోటి, ఈతలపాక పోలయ్య, జోగ్రె నారాయణ మూర్తి, ఉదయ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - పరవాడ: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై పరవాడ సిఐ ఎస్.బాలసూర్యారావు అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బొంగు కార్తీక్, బైరెడ్డి కుష్వంత్‌లకు రూ.500 చొప్పున నగదు బహుమతి అందజేశారు ఎస్ఐ టి.మల్లేశ్వరరావు , పోలీసు సిబ్బంది, హెచ్ఎం బి. అప్పలనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం - జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి : స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం మరింత వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందనలో పాల్గొని, ప్రజల నుండి 380 అర్జీలు వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను తిరస్కరిస్తే వాటి కారణాలను దరఖాస్తుదారునకు తప్పక తెలియజేయాలన్నారు. స్పందనలో డిఆర్ఒ బి. దయానిధిఉప కలెక్టర్ ఎ.మహేష్, డిఆర్ఓ డిఆర్‌డిఎ పిడి శచీదేవి, భూమి సర్వే ఎడి ఎస్.గోపాలరాజ స్పందన అర్జీలను స్వీకరించారు.

150 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : అనిల్ నీరుకొండ హాస్పిటల్ సౌజన్యంతో మండలంలోని ఎం.అలమండ గ్రామంలో సోమవారం పోతల పాత్రునాయుడు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు 15 మందిని మెరుగైన శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ మౌనిక, పలువురు డాక్టర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

2013 భూ సేకరణ చట్టం ప్రకారం

నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

వినతి పత్రం అందజేస్తున్న నిర్వాసితులు

ప్రజాశక్తి-నక్కపల్లి:వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు సేకరించిన భూములకు సంబంధించి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం, ప్యాకేజీ చెల్లించాలని నిర్వాసితులు కోరారు. మండలంలోని చందనాడ గ్రామంలో ఏపీఐఐసీ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ మేరకు డిటి నీరజకు నిర్వాసితులు, గ్రామ పెద్దలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు, డిఎల్ పురం రెవిన్యూ గ్రామాల్లో ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు 5,500 ఎకరాల భూములు సేకరించారన్నారు. భూసేకరణ సందర్భంగా జరిగిన గ్రామ సభలలో ఆనాటి జిల్లా కలెక్టర్, ఏపీఐఐసీ అధికారులు, రెవెన్యూ అధికారులు 2013 భూ సేకరణ చట్టం అమలు చేస్తామని రైతాంగానికి, నిర్వాసితులకి పేదలకు, దళితులకు ప్యాకేజీ చెల్లిస్తామని తదితర హామీలు ఇచ్చారని తెలిపారు. నేటికీ భూములు కోల్పోయిన రైతులను, నిర్వాసితులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం చందనాడ గ్రామ పంచాయతీ పరిధిలోని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి 15 లక్షల ప్యాకేజీ చెల్లించాలని, ఇల్లులు కోల్పోతున్న కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 25 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని, జిరాయితీ భూములతో సమానంగా డిఫారం, సాగు భూములకు 18 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. చెట్లకు చాలా తక్కువ నష్టపరిహారం చెల్లించారని, జీవో 357 ప్రకారం కాకుండా జీవో 268 ప్రకారం నష్ట పరిహారం పెంచి చెల్లించాలన్నారు. డిఫారం, సాగు భూములలో ఉన్న చెట్లకు కూడా నష్టపరిహారం చెల్లించి, దళితుల గుల్లబట్లీలు, డి ఫారం భూములకు నష్ట పరిహారం చెల్లించాన్నారు. ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి 10 సెంట్ల ఇంటి స్థలం, మెరుగైన పునరావాసం కోరిన చోట ఇవ్వాలని, చందనాడ గ్రామపంచాయతీలో నిర్వాసితులకు ఆర్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యాలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్, ఫార్మా కంపెనీలు ఇక్కడ నెలకొల్ప వద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, చందనాడ గ్రామ పెద్దలు తళ్ల అప్పలస్వామి, భార్గవ్, మేడిశెట్టి చంద్రరావు, పుణ్యమంతుల సత్తిబాబు, పుణ్యమంతుల బాబ్జీ, గోవిందరావు పాల్గొన్నారు.

చందనాడలో గ్రామసభ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఏపీఐఐసీ సేకరించిన భూములకు సంబంధించి భూసేకరణలో పెండింగ్ చెల్లింపుల క్లియరెన్స్, ప్యాకేజీ అసైన్డ్ లేదా ఆక్రమిత భూమికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ పరిహారంపై ు ఉన్నతాధికారులు సర్వే బృందాలను ఏర్పాటు చేశారు.ఈ మేరకుసోమవారం చందనాడ గ్రామంలో సర్వే బృందం అధికారులు గ్రామసభ నిర్వహించారు. నిర్వాసితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. డిటి నీరజ, నారాయణరావు, దయానంద్ పాల్గొన్నారు .

దరఖాస్తుల స్వీకరిస్తున్న అధికారులు

మాట్లాడుతున్న వెంకటేష్, రైతులు

రీ సర్వేలో అవకతవకలు : టిడిపి

ప్రజాశక్తి-నక్కపల్లి:భూముల రీ సర్వే లో అవకతవకలు జరగకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. మండలంలోని జి.జగన్నాధపురం రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. జి.జగన్నాధపురం గ్రామానికి చెందిన 10 మంది రైతుల భూములు రీ సర్వేలో అవకతవకలు జరిగాయన్నారు. పూర్వం నుండి వీరంతా రికార్డులు కలిగి ఉన్నారని, వీరికి చెందిన భూములను ఎక్కడినుండో వచ్చినవారు వారి పేరిట ఆన్లైన్‌లో భూములను నమోదు చేసుకున్నారని ఆరోపించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో గ్రామంలో రీ సర్వే జరిగిందని, అప్పటి నుండి సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నేటి వరకు పరిష్కరించలేదన్నారు. పాస్ పుస్తకాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటో ముద్రించడం దారుణమన్నారు.

'ఉపాధి' పనులతో మేలు

ప్రజాశక్తి - రావికమతం:మండలంలోని కవగుంట గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ దాసరి సూర్యకుమారి, ఆర్‌బికె ఇన్‌చార్జి వరహాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కూలీలం దరికీ సొంత గ్రామాల్లోనే ఉపాధి కూలి పనులను కల్పించడంతో ఆర్థికంగా మేలు కలుగు తుంద న్నారు. కూలీలందరూ బాధ్యతగా పని చేసి రూ.272లకు రోజు కూలీ వచ్చే విధంగా పని చేయాలని కోరారు. జాబ్‌కార్డులకు సంప్రదించాలని కోరారు. ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పనులు ప్రారంభిస్తున్న వరహాలు

స్పందన వినతుల పరిష్కారం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్పందన ఫిర్యాదులు, వినతులకు సత్వర పరిష్కారం చూపాలని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం ఆదేశించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదుల స్వీకరించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

ఊరేగిస్తున్న మహిళలు

ఘనంగా ఘటాల ఊరేగింపు

ప్రజాశక్తి- రావికమతం:మండలంలోని గర్నికం బాలా చెంచమ్మ తల్లి ఆలయ వార్షిక మహోత్సవం సందర్భంగా సోమవారం ఘటాలను ఘనంగా ఊరేగించారు. ఈ ఉత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించ నున్నారు. దీనిలో భాగంగా సోమవారం గ్రామానికి చెందిన మహిళలు ఘటాలతో అమ్మవారి ఆలయం వరకు భారీ ఊరేగింపుతో తరలి వెళ్లారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

రోడ్డు భద్రతపై ర్యాలీ

ప్రజాశక్తి- బుచ్చెయ్యపేట : రహదారి భద్రతపై మండల కేంద్రంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు రోడ్డు భద్రతకు సంబంధించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ శ్వరరావు మాట్లాడుతూ, వాహనదారులు వాహనాలను అప్రమత్తంగా నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాచార్య, ఏపిఎం బాలరాజు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఆసరాతో ఆర్థికాభివృద్ధి

ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-గొలుగొండ:మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారంటే అది వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేకు గజమాలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మహిళల అభ్యున్నతికి వైయస్సార్ ఆసరా, చేయూత వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబ మంతా ఆర్థికంగా బలపడతారని తెలిపారు.పక్షపాతం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక పార్టీ వైసిపి అన్నారు. డ్వాక్రా మహిళలకు 4 విడత ఆసరా సొమ్ము ఏడు కోట్ల 18 లక్షల చెక్కును ఆయన మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపిపి గజ్జలవు మణికుమారి, వైసిపి మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, ఎంపిడిఓ రత్నకుమారి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఏపిఎం మంగ, వైసిపి మహిళా విభాగ జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, స్థానిక సర్పంచ్ కసిపల్లి అప్పారావు, వైస్ ఎంపిపీలు సుర్ల ఆదినారాయణ, జక్కు నాగమణి పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు పాల్గొన్నారు.

చేపడుతున్న కాలవ పనులు

రూ.3 లక్షలతో కాలువ పనులు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలోని వెంకటా పురం గ్రామంలో ప్రధాన రహదారిని ఆనుకొని ఎస్సీ కాలనీ వద్ద మూడు లక్షలతో డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపడుతున్నట్లు స్థానిక సర్పంచ్ ఇందిరా తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలువ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగవుతుందని తెలిపారు. గడిచిన కొద్ది రోజులుగా సమీప వాసులు ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఆమె తెలిపారు.

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

మాజీ ఎమ్మెల్యేలు అనిత, రామానాయుడు

మాట్లాడుతున్న అనిత

ప్రజాశక్తి-నక్కపల్లి:రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకో ప్రభుత్వం దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత కోరారు. నక్కపల్లిలో క్రిష్ టౌన్ షిప్‌లో ఆమె స్వగృహంలో సోమవారం నియోజకవర్గ తెలుగు యువత, టిడిపి, టిఎన్ఎస్ఎఫ్ యువ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి టిడిపి - జనసేన ఉమ్మడి ప్రభుత్వమును అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. కష్టపడి పని చేస్తే ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ సీనియర్ నేతల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. లోకేష్ తలపెట్టిన శంఖారావం 21 న పాయకరావుపేట నియోజకవర్గంలో జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

భయపడవద్దు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి

చీడికాడ:ప్రజలెవరు వైసిపి ప్రలోభాలను నమ్మవద్దని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పిలుపునిచ్చారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ముగింపు సందర్భంగా సోమవారం జి.కొత్తపల్లి నుండి చేపట్టిన పాదయాత్ర చీడిపల్లి పంచాయతీలో ముగిసింది. ఈ సందర్భంగా గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా రాష్ట్ర ఖాతాలో వేసుకొని డప్పు కొట్టుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి చిన్నమనాయుడు, కార్యదర్శి బొబ్బాది తాతారావు, సర్పంచులు కొల్లి సూర్యనాయుడు, గాలి శ్యామలమ్మ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

మాకవరపాలెం: మాకవరపాలెం మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు ఐనవసప్పల మాణిక్యం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సమక్షంలో పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి విజయ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలన అధ్వాన్నంగా ఉందని, అందుకే తాను పార్టీ మారినట్లు పేర్కొన్నారు.

తాగునీటి బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-మాకవరపాలెంమండలంలోని పాపయ్యపాలెం, రామరాయుడుపాలెం గ్రామాల్లో బోర్ వెల్ పనులను సోమవారం ఎంపిపి రుత్తల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజల నీటి కష్టాలు తీర్చాలనే ఉద్దేశ్యంతో ఈ పనులను ప్రారంభించామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుత్తల నాయుడు, సత్తిబాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఎంపిపి

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్‌డిఒ జయరాం

ఎన్నికల విధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండి చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆర్డీవో హెచ్‌వి.జయరాం సూచించారు. సోమవారం ఎన్నికల సిబ్బందితో సోమవారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, విధుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు ఓటు వేసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

25 వేల పోస్టులతో మెగా డిఎస్‌సి నిర్వహించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం 25 వేల టీచర్ పోస్టులతో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్‌ఐ ఆధ్వర్యాన సోమవారం విశాఖ కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుఎస్‌ఎన్.రాజు, కె.సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా అదిగో, ఇదిగో డిఎస్‌సి అంటూ నిరుద్యోగులను మోసం చేసి, ఎన్నికలు సమీపిస్తున్న వేళ అతి తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం అన్యాయమన్నారు. వాస్తవానికి కేంద్రం చెబుతున్న లెక్కల ప్రకారమే 40 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నట్టు తెలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 117 జిఒ పేరిట 10 వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిన విషయాన్ని, తెలుగు మీడియం తీసివేసి 15 వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిన ఉదంతాన్ని నాయకులు గుర్తుచేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 9 వేలు ఉన్నాయన్నారు. వాస్తవాలన్నింటినీ దాచిపెట్టి ఖాళీలు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో సుమారు10 లక్షల మంది నిరుద్యోగులు డిఎస్‌సి కోసం ఎదురు చూస్తుంటే ఆరు వేల పోస్టులకే నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రావణ్, అనిల్ పాల్గొన్నారు.

జో మోటో రైడర్స్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జో మోటో రైడర్స్‌కు గతంలో ఇచ్చే దాని కంటే తగ్గిస్తున్న రేట్లును పెంచాలని, ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని, విశాఖ నగరంలో ఆఫీసు ఏర్పాటు చేయాలని, గతంలో డిల్లీ హైకోర్టు తీర్పు ప్రకారం మినిమం గ్యారింటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఒక్కరోజు రోజు సమ్మె చేశారు. సమ్మెలో పాల్గొన్న వారంతా డైమండ్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఆల్ ఇండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బి.జగన్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో ఇతర ఉద్యోగాలు లేక ఉన్నత చదువులు చదువుకొని జో మోటో వంటి గిగ్ యాప్‌లో లాగిన్ అయ్యి 10 వేల మంది వరకూ పనిచేస్తున్నారన్నారు. వారిలో ఎక్కువ మంది నాలుగు సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలం నుంచీ పనిచేస్తున్నారన్నారు. గతంలో ఇచ్చేదానికంటే తగ్గించి ట్రిప్పుకు ఇస్తున్నారన్నారు. అలాగే ఎక్కువ మంది కొత్తవారిని చేర్చుకొని పాతవారికి కనీసం ట్రిప్పులు ఇవ్వడం లేదన్నారు. అందువల్ల గతంలో వారానికి రూ. 6 వేలు సంపాదించిన వారికి ప్రస్తుతం వారానికి రూ.2 వేలు కూడా రావటం లేదన్నారు. పెరిగిన ధరలతో వారి కుటుంబాలు బతకలేకున్నాయని తెలిపారు. నేడు పెట్రోల్ ధర పెరిగిందని, బైకు మెయింటినెన్స్, పెట్రోలు ఛార్జీలు తీసివేస్తే రోజుకు రూ.200 కూడా రావడం లేదని అన్నారు. ఎవరైనా తక్కువ రేటు ఇస్తున్నారని ప్రశ్నిస్తే వారిపైన కక్ష కట్టి లాగిన్ ఆపేస్తున్నారని తెలిపారు. సమస్యలను యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు.

16న సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- మధురవాడ : ఈ నెల 16న చేపట్టే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు, ఐద్వా మధురవాడ జోన్ కమిటీలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు ముద్రించిన పోస్టర్‌ను కొమ్మాదిలోని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.అప్పలరాజు, డి.కొండమ్మ, జి.కిరణ్, ఐద్వా నాయకులు బి.భారతి, టికె.శారద తదితరులు పాల్గొన్నారు.

ములగాడ : అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన సోమవారం హెచ్‌పిసిఎల్ గేటు వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి బి.నాగభూషణం, ఎఐటియుసి జిల్లా నాయకులు కె.సత్యనారాయణ, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్క లక్ష్మణరావు మాట్లాడుతూ, కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి వేసిందని తెలిపారు. ఈ లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల్లో కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, పెట్రోలు, డీజిల్, వంటగ్యాసు, నిత్యావసర ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో సుమారు 94 శాతంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు ఇఎస్‌ఐ, పిఎఫ్‌తో కూడిన సమగ్ర చట్టం చేయాలని కోరారు. బందును జయప్రదం చేసేందుకు ఈ నెల 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు డాక్ యార్డ్ పైప్ లైన్ నుంచి జింక్ గేటు వరకు చేపట్టే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు, కార్యదర్శి పి.పైడిరాజు, పి.సురేష్, జి.నరేష్, ఐఎన్‌టియుసి నాయకులు కె.తాతబాబు, ఎఐటియుసి నాయకులు జి.రాంబాబు, టిఎన్‌టియుసి నాయకులు పి.కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

14న బైకు ర్యాలీ : సిఐటియు

విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 16న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ 14న బుధవారం నగరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి ఈ బైకు ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు.

మల్కాపురంలో ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎం.జగ్గునాయుడు

కె.కోటపాడు. :ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్రంలోని బిజెపిప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే పారిశ్రామిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఎపి. రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని. సోమనాథన్ కమిటీ సిఫార్సు మేరకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని., ఉపాధి హామీ పని దినాలను 200 రోజు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు. రైతులు. పాల్గొన్నారు.

అనకాపల్లి : 16న సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి నేతలు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక సిపిఐ కోడిగంటి గోవిందరావు భవన్‌లో ఎఐటియుసి జిల్లా కన్వీనర్ వై.ఎన్ .భద్రం అధ్యక్షతన జరిగిన స్థాయీ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఏఐటియుసి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీఎస్‌జె. అచ్యుతరావు పాల్గొని మాట్లాడుతూ కులం, మతం పేరుతో మనుషుల మధ్య ద్వేషాలు సృష్టించి, మళ్లీ అధికారంలోకి రావాలన్నా మోడీ ప్రభుత్వ కుట్రలనుతిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమ్మె వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, కె.సత్యాంజనేయ, పెంట కోట సత్యనారాయణ, జి ఏసుదాసు, కే లక్ష్మణ, పి.ఎన్ ప్రసాద్, శరగడం. సుబ్రహ్మణ్యం నేస్తాలు, పరదేశి, మూర్తి, శ్రీరామదాసు అబ్బులు, తాకాసి వెంకటేశ్వరరావు, వాసు, అప్పలరాజు, నూకరాజు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు పిలుపునిచ్చారు. సోమవారం నర్సీపట్నం సిఐటియు కార్యాలయంలో సిఐటియు కన్వీనర్ టి.ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మిక, రైతాంగం కలిసి రావాలన్నారు. నిత్యావసర ధరలు, నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేస్తోందని విమర్శించారు.విద్యుత్ సంస్కరణలను నిలిపివేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎడిఎం జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్న, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు వి.సామ్రాజ్యం, ప్రాజెక్టు కార్యదర్శి ఆర్.రమణమ్మ, కృష్ణవేణి, పరివేణి, ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు ఆర్.గోవింద్ పాల్గొన్నారు.

నర్సీపట్నంలో మాట్లాడుతున్న రాజు

కె.కోటపాడులో ప్రచారం చేపడుతున్న నాయకులు

రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీల్లో

మాడుగుల వీనస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- మాడుగుల: రాష్ట్రస్థాయిలో జరిగిన చెకుముకి పోటీల్లో మాడుగుల వీనస్ విద్యార్థులు ప్రతిభను కనుపరిచారు. ఈనెల 10,11వ తేదీలలో పల్నాడు జిల్లా యడ్లపాడు గ్రామంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో మాడుగుల విద్యార్థులు ప్రతిభను చూపి బహుమతిని సంపాదించారు. మాడుగుల మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న టి.హేమణ్యా, కె రక్షిత, ఆర్.హేమశ్రీ, కె.శ్యామలతలు స్థానిక వీనస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్‌లో కరస్పాండెంట్ తాలపు రెడ్డి నాగచంద్ర ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వీరు గత నెలలో జరిగిన చెకుముకి జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. ఐదు రౌండ్లతో కూడిన రాష్ట్రస్థాయి పోటీలలో రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల నుంచి 52 టీములతో 156 మంది విద్యార్థులు పాల్గొనగా మాడుగుల మండలం నుంచి వెళ్లిన విద్యార్థులు రాష్ట్రస్థాయి తృతీయ స్థానాన్ని సంపాదించారు. గెలుపొందిన విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.గేయానంద్, ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణ్‌రావు, ఇస్రో సైంటిస్ట్ పి.జగదీష్ చంద్ర రెడ్డీ, హెడ్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ సైన్స్ ఏవివిఎస్ స్వామి చేతుల మీదుగా బహుమతి, ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వీనస్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ తాలపురెడ్డీ నాగ చంద్ర, చల్ల ప్రకాష్‌లు పాల్గొన్నారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు